క్లుప్తంగా

జైజంగో.. జైలింగో దీక్షల స్వీకరణ



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్, భక్తులు

బేల: మండలంలోని చంపెల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో ఆదివాసీల ఆధ్వర్యంలో శుక్రవారం జైజంగో.. జైలింగో దీక్షల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోండి ధర్మ గురువు పాహండీ కుపార్ లింగు చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మిక గురువు కుస్రం గోపాల కృష్ణ మహరాజ్ చేతుల మీదుగా దీక్షదారులకు కంకణాలను కట్టి, దీక్షలను స్వీకరింపచేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సర్పంచ్ కొరంగే జంగ్‌షా, రాయిసెంటర్ అధ్యక్షుడు కొరంగే సోనేరావు, కార్యదర్శి జల్పత్ రావు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తేనే భవిష్యత్

గుడిహత్నూర్: క్రీడల్లో రాణిస్తేనే క్రీడాకారుడికి మంచి భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ యువసేనా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీ నాందేవ్, శివాజీ యూత్ అధ్యక్షుడు కేంద్రే సందీప్, చందాపురే కై లాస్, అంకతి రవీందర్, చట్ల మహేందర్, తరుణ్, నితేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై సునీల్

ఇంద్రవెల్లి: సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఎస్సై దుబ్బక సునీల్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొడ్డిగూడ గ్రామంలోని యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీల పథకంను ఆసరాగా చేసుకొని సైబర్ నేరస్తులు గ్రామీణ ప్రజలకు, యువతకు ఫోన్ చేసి వారి ఖాతాలోని డబ్బులను స్వాహా చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై భీంరావ్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

'సికిల్‌సెల్'పై అవగాహన ఉండాలి

ఇచ్చోడ: గర్భిణులకు సికిల్‌సెల్‌పై అవగాహన కలిగి ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని దుబార్‌పేట్ గ్రామంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భిణులు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుధా, పద్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి'

కైలాస్‌నగర్: ఆత్మహత్యకు పాల్పడిన భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన కౌలు రైతు ఎడిపెల్లి రమేశ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇన్‌చార్జి డీఆర్వో అరవింద్ కుమార్, ఆర్డీవో స్రవంతిలకు వినతిపత్రాలు అందజేశారు. రైతు రమేశ్ 12 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి పంట సాగు చేస్తున్నాడన్నారు. ఇందు కోసం రూ.8 లక్షల అప్పు చేశారని, కేవలం ఎకరాకు ఐదు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చిందన్నారు. అప్పులు తీర్చలేనని బెంగతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. ఆకుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. సీపీఎం జిల్యాల కార్యదర్శి డి.మల్లేష్, బండి దత్తాత్రి, ధొనిపెల్లి స్వామి పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నిఖిల్ రాజ్ శుక్రవారం 15 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. సరిపడా పోషకాహారం తీసుకోవడంతో పాటు మందులు క్రమం తప్పకుండా వాడాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం హెచ్ఈవో జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, హెల్త్ అసిస్టెంట్ విష్ణు, సరస్వతి, భాగ్యవతి, గోదావరి పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ఫస్ట్‌స్టెప్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలను జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో భోగి మంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బిల్కిస్, కరస్పాండెంట్ కపిల్‌రెడ్డి, అనురాజ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి

జిల్లా వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, అధికారులు వివేకానంద విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు సూచించారు.

\- సాక్షి, నెట్‌వర్క్



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



బేల: వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు



నార్నూర్: ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు



బోథ్: కౌఠ(బి) గ్రామంలో..



గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న సిబ్బంది

- ఆదిలాబాద్ పట్టణంలోని వివేకానంద చౌక్‌లో వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ నివాళులర్పించారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పాల్గొన్నారు.
- బోథ్ మండలంలోని కౌఠ(బి), సొనాల గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- ఉట్నూర్‌రూరల్ మండల కేంద్రంలోని వివేకానంద చౌక్‌లో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు.
- స్వామి వివేకనందను ఆదర్శంగా తీసుకోవాలని స్వదేశీ జాగరణ్ మంచ్ జిల్లా కో కన్వీనర్ నాగుల సతీష్ అన్నారు. గుడిహత్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు.
- బేల మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.
- తలమడుగు మండల కేంద్రంలో బ్లూ భీమ్, సామాజిక సేవ సంఘాల ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని నిర్వహించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.
- తాంసి, భీంపూర్ మండలాల్లో వివేకానంద జయంతిని నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుదర్శన్, అధ్యాపకులు వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు.
- ఇంద్రవెల్లి మండలంలోని బీజేపీ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువతకు స్ఫూర్తిదాయకమని బీజేపీ నాయకులు కొనియాడారు.
- ఇచ్చోడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏబీవీపీ నాయకులు, ఉపాధ్యాయులు వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- నేరడిగొండ మండల కేంద్రంలో మతాజీ చౌహన్ శ్వేత ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఉట్నూర్‌రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు



నేరడిగొండ: జయంతిలో పాల్గొన్న చిన్నారులు



తాంసి కళాశాలలో..



తలమడుగులో..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ అర్బన్ మండల పరిధిలోని సీసీఐ, ఖుర్షాపూర్ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా పట్టణంలోని పలు కాలనీల్లో ఈనెల 13న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈలు ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్ ఎస్టేట్, తిర్పెల్లి, బడ్క మోహెల్లా, పంజేశా ఏరియాల లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, ఖుర్షపూర్, భాగ్యనగర్, తిలక్ నగర్, మహాలక్ష్మి వాడ, తాటి గూడ, క్రాంతి నగర్, అంబేద్కర్ చౌక్, శివాజీ చౌక్, గాంధీ చౌక్ ఏరియాలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బోథ్: మండలంలోని బోథ్, పొచ్చెర విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

గ్రామాలను అభివృద్ధి చేయాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గిరిజనులు

ఇంద్రవెల్లి: కొలాం గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మర్కగూడ సర్పంచ్ కొడప భీంరావ్ అన్నారు. శుక్రవారం గ్రామస్తులతో కలిసి ఉట్నూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. కొలాం గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ఇప్పటికీ గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని, సమస్యల మధ్య ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మర్కగూడ గిరిజన పెద్దలు లేతు, కుంరం భీంరావ్, తుకారం, దేవ్‌రావ్ పాల్గొన్నారు.

ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు బదిలీ చేయాలి



ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: దళిత యువకుడు ఎంబడి వంశీపై జరిగిన హత్యయత్నానికి బాధ్యుడైన ప్రధాన నిందితులు కౌన్సిలర్ ఉష్కం రఘుపతితో పాటు మిగితా వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలమ్‌ను వంశీ కుటుంబసభ్యులు, దళిత సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. కేసును వేగవంతంగా విచారించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు బదిలీ చేయాలని కోరారు. అవసరమైతే విచారణ అధికారులను మార్చాలని ఎస్పీకి విన్నవించారు. ఇందులో అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న, నలగంటి నవీన్, బాధితుడి తల్లిదండ్రులు ఎంబడి స్వామి, మంజుల, శోభతాయి, ప్రశాంత్, శశికాంత్, నల్ల రాజేశ్వర్, ఎంబడి మధు, సురేందర్, నాందేవ్, ఈర్ల దయాకర్, సత్యనారాయణ ఉన్నారు.

ఆదివాసీ పర్ధాన్ సమాజ్‌ను జాగృతి చేసేందుకు కృషి



మాట్లాడుతున్న గేడం మాధవ్, నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆదివాసీ పర్ధాన్ సమాజ్‌ను జాగృతి చేసేందుకు కృషి చేస్తానని ఆదివాసీ పర్ధాన్ సమాజ్ అడహక్ కమిటీ జిల్లా నాయకుడు గేడం మాధవ్ అన్నారు. శుక్రవారం మావల మండలంలోని వాఘాపూర్‌లో ఆదివాసీ పర్ధాన్ సమాజ్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వాలు తమకు సంక్షేమ పథకాలు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. శనివారం ఇంద్రవెల్లిలో జరగనున్న సన్నాహక సమావేశానికి ఆదివాసీ మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మావల కార్యవర్గం ఎన్నిక..

మావల మండల ఆదివాసీ పర్ధాన్ సమాజ్ మండల కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోడం వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మడావి కరుణాకర్, గౌరవ అధ్యక్షుడిగా మడావి నారాయణ, మెస్రం ప్రేంనివాస్, ఉపాధ్యక్షుడిగా మడావి రతన్, సలహాదారులుగా మెస్రం ప్రకాష్, మడావి స్వామిదాస్, మెస్రం ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా సాయిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మడావి దత్తు, కోశాధికారిగా మడావి సంతోష్, ప్రచార కార్యదర్శిగా మడావి అరుణ్ కుమార్, సభ్యులుగా మెస్రం అఖిల్, మడావి సుధాకర్, ఉయిక అవినాష్, కొడప రఘువీర్, మెస్రం కిరణ్, మెస్రం కిషోర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో అడహక్ కమిటీ సభ్యులు మడావి దిగంభర్, సెడ్మకి సుభాష్, మడావి గణేష్, గేడం దీపక్ పాల్గొన్నారు.

ఈ-కేవైసీ పూర్తి చేయాలి

బోథ్: రేషన్ లబ్ధిదారులు ఈ-కేవైసీని పూర్తి చేయాలని తహసీల్దార్ సుభాష్ చందర్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రేషన్ డీలర్లకు పలు సూచనలు చేశారు. రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రేషన్ డీలర్లకు బదులుగా ఇతరులు రేషన్ దుకాణాన్ని నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధికారులు, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

యువతే దేశానికి వెన్నెముక

బోథ్: యువతే దేశానికి వెన్నెముకని బోథ్ ఎస్సై రాము అన్నారు. శుక్రవారం బోథ్ పట్టణంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ప్రారంభించారు. ఇలాగే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 2కే రన్‌లో మొదటి బహుమతి బాబెర గ్రామంకి చెందిన భీం రావు, రెండో బహుమతి బోథ్‌కు చెందిన వర్షిత్, మూడో బహుమతి బోథ్‌కు చెందిన శివరాజ్ గెలుపొందారు. కార్యక్రమంలో మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్, యువకులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన సోమేశ్వర్

బోథ్: మహారాష్ట్రలోని నాసిక్‌లో జరుగుతున్న జాతీయ యువజన సదస్సులో మండలంలోని కౌఠ(బి) గ్రామానికి చెందిన వెండి సోమేశ్వర్ శుక్రవారం కేంద్ర యువజన క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలిశారు. ఆదిలాబాద్ జిల్లాలో యువకులు, విద్యార్థుల కోసం స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట ప్రతిక్, రమేశ్, ముత్యం, ప్రణయ్, నాందేవ్ పాల్గొన్నారు.

'హామీలు అమలు చేయాలి'



భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జోగు రామన్న

బేల: కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని జూనోని గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠాపన చేసిన కుమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు కుమురం భీం ఆశయాలు, సిద్ధాంతాలు పక్కన పెట్టి స్వార్థపూరిత రాజకీయాలు చేశాయన్నారు. రైతులపై చిన్నచూపు చూడకుండా అన్నిసంక్షేమ పథకాలు అమలు చేయాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, బీఆర్ఎస్ నాయకులు రాక్రే గంభీర్, సతీష్‌పవార్, ప్రమోద్‌రెడ్డి, కొడప అరుణ్, మెంతెం దత్తు, మెట్టు ప్రహ్లాద్, ఇజ్జగిరి నారాయణ, గోడం సునీల్, కుమ్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

జోగురామన్న వెంటే ఉంటాం

జైనథ్: ఇటీవల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి పార్టీ వీడారని దీని వలన పార్టీకి ఎలాంటి నష్టం లేదని, బీఆర్ఎస్ నాయకులంతా మాజీ ఎమ్మెల్యే జోగురామన్న వెంటే ఉంటారని మండల ప్రధాన కార్యదర్శి పులివేణి గణేశ్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కోట్లాది రూపాయల జెడ్పీ నిధులతో పనులు చేపట్టి ఆర్థికంగా ఎదిగిన తుమ్మల వెంకట్‌రెడ్డి విశ్వాసం లేకుండా కాంగ్రెస్‌లో చేరానని మండిపడ్డారు. సమావేశంలో జైనథ్ సర్పంచ్ దుమాల దేవన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ గణేష్‌రెడ్డి

తలమడుగు: మండలంలోని కోసాయి, ఉమ్రీ గ్రామాల రైతులకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్‌కి వినతిపత్రం అందజేశారు. గిరిజన గ్రామాల రైతులకు 60 మందికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి త్రీఫేజ్ విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. మరో 20 మంది రైతులకు బోరు సౌకర్యం ఉన్నా.. విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదన్నారు. వారికి త్రీఫేజ్ విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మెస్రం హనుమంతు, దత్తు పటేల్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

'ఆరోపణలు మానుకోవాలి'

బోథ్: మండల కేంద్రంలోని ఐదు చేతుల పోచమ్మ గుడి నిర్మాణానికి సంబంధించి పనుల కోసం అగ్రిమెంట్ జరిగిందని మాజీ వీడీసీ అధ్యక్షుడు లింగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. మూఢం ఉన్నందునే ఇన్ని రోజులు పనులు ప్రారంభించలేదన్నారు. కొంతమంది విషయం తెలుసుకోకుండానే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

సంక్షిప్త వార్తలు..

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి: గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొబైల్ ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ యుఐడీ రాష్ట్ర పరిశీలకులు సుభం కోరారు. శుక్రవారం మొబైల్ ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆధార్ కేంద్రం నిర్వాహకులు అంజద్, మహేశ్వరి పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఈశ్వర్‌నగర్, అందునాయక్‌తండా, భీంనగర్ గ్రామాల్లో శుక్రవారం అయోధ్య అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. మహిళ భక్తులు చేసిన నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో అందునాయక్‌తండా మహరాజ్ రాంసింగ్‌బాబా, భక్తులు దిపక్‌సింగ్ షేకవత్, ముండే రాజు పాల్గొన్నారు.

నేడు అక్షింతల పంపిణీ

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామంలో శనివారం అయోధ్య అక్షింతల పంపిణీ చేయనున్నట్లు గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు గ్రామంలోని రామ మందిరం నుంచి భాజాభజంత్రీలతో శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు.

అలిశెట్టిది ప్రత్యేక ఒరవడి

ఆదిలాబాద్: సాహిత్య ఉద్యమంలో అలిశెట్టి ప్రభాకర్‌ది ప్రత్యేక ఒరవడి అని తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ అధ్యక్షుడు బాలసాని నారాయణ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అలిశెట్టి ప్రభాకర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో తోడసం చందు, ఉదారి నారాయణ, అరుణ, భూమన్న, రాజ్యవర్ధన్, వరప్రసాద్ పాల్గొన్నారు.

వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలి

బోథ్: వాహనదారులు అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని బోథ్ ఎస్సై రాము సూచించారు. శుక్రవారం మండలంలోని వేంకటేశ్వర ఆలయం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలులేని వాహనదారులకు జరిమానా విధించారు. డ్రైవర్‌కు హెల్మెట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమిసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమంగా పత్తి కొనుగోలు చేస్తే చర్యలు

సిరికొండ: అక్రమంగా పత్తి కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మార్కెట్ కమిటీ కార్యదర్శి రమేశ్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించి, పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. అక్రమంగా పత్తి కొనుగోళ్ల చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

గాదిగూడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా గంగాసింగ్

నార్నూర్: గాదిగూడ ఇన్‌చార్జి ఎంపీడీవో శుక్రవారం గంగాసింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ అడ చంద్రకళరాజు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి తనవంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అందేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జైవంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం

కైలాస్‌నగర్: ఇటీవల తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొండూరు గంగాధర్‌ను టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక టీఎన్జీవోస్ సంఘ భవనంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.అశోక్, నవీన్ కుమార్, గోపి, అరుణ్ కుమార్, తిరుమల్ రెడ్డి, సప్దార్ అలీ పాల్గొన్నారు.

యువసేన యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్

ఇచ్చోడ: మండల కేంద్రంలో ఈనెల 15 నుంచి 17 వరకు రెండు రోజుల పాటు యువసేన యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పవార్ సచిన్, జాదవ్ సాయికృష్ణలు తెలిపారు. ప్రథమ బహుమతి రూ 25,111 నగదు, రెండో బహుమతి రూ 15,111, మూడో బహుమతి రూ 7,111 లను నగదు అందచేయనున్నట్లు పేర్కొన్నారు. క్రీడకారులు రూ. 800లు ఎంట్రీ ఫీజు చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

ఎస్పీని కలిసిన సుహాసినిరెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన గౌస్ ఆలమ్‌ను బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న బెల్టుషాపులను తొలగించాలని వినతిపత్రం అందజేశారు. ఆమె వెంట బీజేపీ నాయకులు విజయ్ కుమార్, శివయ్య, సతీష్ రెడ్డి, హరికాంత్ ఉన్నారు. అలాగే ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీకు వినతిపత్రం అందజేశారు.

ఎస్పీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బోథ్: జిల్లా ఎస్పీగా నూతనంగా వచ్చిన గౌస్ ఆలమ్‌ను బోథ్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు భీమ బుచ్చన్న, దీటి దేవిదాస్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ముస్తాబైన వేంకటేశ్వర స్వామి ఆలయం

తాంసి: భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలోని శ్రీ భూగోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. 13 నుంచి 17 వరకు పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయకమిటీ తరపున ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు దేవత్వాహ్వానం, బలిహరణం, హారతి కార్యక్రమాలు నిర్వహించి బ్రహ్మోత్సవాలను ప్రారంభించనున్నారు. చివరి రోజు వేంకటేశ్వర స్వామి కల్యాణంతో పాటు సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు శ్రీ శివదత్తగిరి మహరాజ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.